ప్రజాశక్తి

మంగళవారం 23 జనవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడ ధర్నా చౌక్ వద్ద అర్ధరాత్రి 3 గంటల సమయంలో అంగన్వాడీలను చుట్టు ముట్టిన పోలీసులు; ఆరోగ్యం క్షీణించడంతో ఓ అంగన్వాడీని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీలపై ప్రభుత్వ

దమనకాండ

- ధర్నా చౌక్ వద్ద చీకట్లోనే అరెస్టుల పర్వం ● ఎక్కడికక్కడ అరెస్టులు
- కిక్కిరిసిన పోలీస్‌స్టేషన్లు ● రోడ్లపై బైఠాయించి నిరసనల
- తోపులాటలు, పెనుగులాటలతో ఉద్రిక్త వాతావరణం
- విలేకరులు, ఫొటోగ్రాఫర్లపైనా పోలీసు జులుం

చలో విజయవాడకు తరలివచ్చిన వేలాది మంది అంగన్‌వాడీలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్, కార్ల్‌మార్క్స్ రోడ్డు, మహాత్మాగాంధీ రోడ్డు తదితర ప్రాంతాలకు చేరుకున్న అంగన్‌వాడీలు అక్కడ నుంచి బిఆర్‌టిఎస్ రోడ్డు, ధర్నా చౌక్‌కు వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు ఎక్కడికక్కడ అంగన్‌వాడీలను, కార్మిక సంఘాల నాయకులను అడ్డుకున్నారు. ధర్నా చౌక్ బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్, మధురానగర్, చుట్టగుంట సిగ్నల్‌లైట్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో అంగన్వాడీలు, సిఐటియు ఇతర ప్రజాసంఘాల నాయకులు రోడ్డుపై బైటాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బస్సులు వ్యాన్‌లు, ఆటోల్లో విసిరేశారు. రైల్వే, స్టేషన్, బస్టాండ్ సెంటర్, పలు ప్రాంతాల నుంచి దఫ దఫాలుగా వస్తున్న అంగన్‌వాడీలను వచ్చిన వారిని వచ్చినట్లు అరెస్టు చేసి పలు పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

(పూర్తి వివరాలు, చిత్రాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

అరెస్టు అనంతరం మచిలీపట్నం తరలించినా అక్కడా ఆందోళనకు దిగిన అంగన్వాడీలు

బిఆర్‌టిఎస్ రోడ్ వద్ద అరెస్టుల పర్వ

తుది జాబితాలు విడుదల

- ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం ఓటర్లు16.75 లక్షలు
- పురుషులు 8.17 లక్షల మంది
- మహిళలు 8.57 లక్షల మంది

- కృష్ణాజిల్లాలో మొత్తం ఓటర్లు 15.18 లక్షలు
- పురుషులు 7.37 లక్షల మంది
- మహిళలు 7.81 లక్షల మంది

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 16,74,995 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 150 మంది థర్డ్ జండర్ ఓటర్లున్నారు. ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ డిల్లీరావు సోమవారం విడుదల చేశారు. 2024 జనవరి 1 అర్హత తేదీ ప్రాతిపదికగా తుది జాబితాను ప్రకటించారు. మొత్తం 16,74,995 మంది ఓటర్లలో పురుషులు 8,17,484 మంది ఉండగా, మహిళా ఓటర్లు 8,57,361 మంది ఉన్నారు. వీరితోపాటు థర్డ్ జెండర్ ఓటర్లు 150 మంది ఉన్నారు. తుది ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఎస్‌-ఎస్‌ఆర్ 2024 కింద సోమవారం ప్రచురించిన తుది ఓటర్ల జాబితాను అందజేసి అందులోని అంశాలను వివరించారు. ఈ వివరాల ప్రకారం....2023 అక్టోబర్ 27న ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం ఓటర్లు 16,39,152 మంది ఉన్నారు. తాజాగా విడుదల చేసిన తుది జాబితా ప్రకారం 16,74,995కు ఓటర్ల సంఖ్య పెరిగింది. ముసాయిదా సంఖ్యతో పోలిస్తే తుది జాబితాలో 35,843 మంది ఓటర్లు పెరిగారు. తుది ఓటర్ల జాబితాలను గుర్తింపు కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచారు. అంతేగాక ఎస్ఎస్ఆర్ 2024పై ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గంతోపాటు జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుంచి 1,30,852 ఫిర్యాదులు అందాయి. వీటిని పరిశీలించిన అనంతరం 7,748 డెత్ కేసులు, 10,145 శాశ్వత బదలాయింపు కేసులు, 11,311 డబుల్ ఎంట్రీలను గుర్తించారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం పేరు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	మొత్తం
తిరువూరు	1,01,327	1,04,142	2,05,476
విజయవాడ పశ్చిమ	1,23,218	1,25,596	2,48,849
విజయవాడ సెంట్రల్	1,33,048	1,40,656	2,73,754
విజయవాడ తూర్పు	1,29,721	1,35,036	2,64,778
మైలవరం	1,34,410	1,41,981	2,76,409
నందిగామ	0,98,531	1,04,784	2,03,322
జగ్గయ్యపేట	0,97,229	1,05,166	2,02,407
మొత్తం	8,17,484	8,57,361	16,74,995

కృష్ణాజిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం పేరు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	మొత్తం
పెనమలూరు	1,38,540	1,48,136	2,86,679
పెడన	0,82,245	0,83,524	1,65,770
గన్నవరం	1,33,839,	1,43,469	2,77,323
గుడివాడ	0,96,342	1,04,434	2,00,786
మచిలీపట్నం	0,93,492	1,00,079	1,93,574
అవనిగడ్డ	1,04,121	1,06,823	2,10,965
పామర్రు	0,88,815	0,94,340	1,83,158
మొత్తం	7,37,394	7,80,796	15,18,255



ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల మ్యాప్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లాలో 15.18 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. నియోజకవర్గాల వారీగా ఓటర్ల తుది జాబితాను సోమవారం ఎన్నికల సంఘం ప్రకటించింది. జిల్లాలో కొత్తగా 93,074 మందికి ఓటు హక్కుకల్పించారు. వీరిలో పురుషులు 44,117 మంది కాగా, మహిళలు 48,954 మంది ఉన్నారు. కొత్త ఓటర్లు గన్నవరం నియోజకవర్గంలో అత్యధికంగా నమోదు కాగా, అత్యల్పంఇవ పామర్రు నియోజకవర్గంలో నమోదు చేసుకున్నారు. జిల్లాలో పురుషులు కన్నా మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ తుది జాబిత ఆధారంగానే రానున్న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం నిరంతరం ఓటర్ల నమోదు ప్రక్రియను కొనసాగిస్తోంది. నూతన ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఒకే ఓటరు పేరు డబుల్ ఎంట్రీలతో ఉంటే వారిపేర్లు, మతిచెందిన వారి పేర్లను ఓటర్ల జాబితాలను నుంచి తొలగించారు. ఆన్‌లైన్ ద్వారా కూడా 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా చేరేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఓటర్ల మార్పులు-చేర్పులు అనంతరం తుది జాబితాను ప్రకటించారు. రాష్ట్రంలో దొంగ ఓట్ల నమోదు, ప్రత్యర్థుల ఓట్లు తొలగింపు వంటి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ అధికారులకు ఛాలెంజ్‌గా మారింది. చేర్పులు, తొలగింపులకు వేలాదిగా దరఖాస్తు వచ్చాయి. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు మాత్రమే ఓటు హక్కు కల్పించారు. దీంతో పెద్దఎత్తున చేర్పులు, మార్పులు చేసిన దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. జిల్లాలో ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులకు సంబంధించి 1,97,769 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించిన అనంతరం 7,626 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అనంతరం 1,90,143 మందికి ఓటు హక్కు కల్పించారు. ముసాయిదా జాబితాలో ప్రకటించిన దానికన్నా తుది జాబితాలో 35,452 మంది ఓటర్లు పెరిగారు.ఓటర్ల మార్పులు-చేర్పుల అనంతరం తుది జాబితాలో జిల్లాలో మొత్తం 15,18,255 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీరిలో పురుష ఓటర్లు 7,37,394 మంది, మహిళా ఓటర్లు 7,80,796 మంది, ఇతర ఓటర్లు 65 మంది ఉన్నారు. ఈ జాబితాలో పురుషులకన్నా మహిళా ఓటర్లే 43,402 మంది అధికంగా ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లదే పైచేయిగా ఉంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను పెనుమలూరు నియోజకవర్గంలో అత్యధికంగా 2,86,679 ఓటర్లు ఉండగా, పెడన నియోజకవర్గంలో అత్యల్పంగా 1,65,770 మంది ఉన్నారు.

చలో విజయవాడపై పోలీసు నిర్బంధం

చలో విజయవాడకు తరలివచ్చిన వేలాది మంది అంగన్‌వాడీలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్, కార్ల్‌మార్క్స్ రోడ్డు, మహాత్మాగాంధీ రోడ్డు తదితర ప్రాంతాలకు చేరుకున్న అంగన్‌వాడీలు అక్కడ నుంచి బిఆర్‌టిఎస్ రోడ్డు, ధర్నా చౌక్‌కు వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు ఎక్కడికక్కడ సిఐటియు, అంగన్‌వాడీ నాయకులను అడ్డుకున్నారు. ధర్నా చౌక్ బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్, మధురానగర్, చుట్టగుంట సిగ్నల్‌లైట్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో అంగన్వాడీలు, సిఐటియు ఇతర ప్రజాసంఘాల నాయకులు రోడ్డుపై బైటాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బస్సులు వ్యాన్‌లు, ఆటోల్లో విసిరేశారు. రైల్వే, స్టేషన్, బస్టాండ్ సెంటర్, పలు ప్రాంతాల నుంచి దఫ దఫాలుగా వస్తున్న అంగన్‌వాడీలను వచ్చిన వారిని వచ్చినట్లు అరెస్టు చేసి పలు పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

- ఎక్కడికక్కడ అంగన్‌వాడీల అరెస్టు
- కిక్కిరిసిన పోలీస్‌స్టేషన్లు
- రోడ్లపై బైఠాయించి నిరసనలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పరిధిలో గుంటూరు వెళ్లే కనకదుర్గ వారధి, ప్రకాశం బ్యారేజీ, వన్‌టౌన్, ధర్నాచౌక్, లెనిన్‌సెంటర్, సాంబమూర్తి రోడ్డు, మీసాల రాజేశ్వరరావు బ్రిడ్జి, గవర్నమెంట్‌ప్రెస్ తదితర ప్రాంతాల్లో అంగన్‌వాడీలను పెద్ద ఎత్తున పోలీసులు చుట్టుముట్టి దొరికినవారిని దొరికినట్లు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వేలాది మంది సిఐటియు నాయకులు, అంగన్వాడీలను కృష్ణాజిల్లా మచిలీపట్నం, గుంటూరు, ప్రకాశం, పల్నాడు, ఏలూరు, కాకినాడ, రాజమండ్రి, పెదవేగి తదితర జిల్లాల సుదూర ప్రాంతాల పోలీస్టేషన్లకు తరలించారు. విజయవాడ పుట్ జంక్షన్ వద్ద సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి.మధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వి.నరసింహులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, మహేష్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి జయనీ రత్నకుమారి, జిల్లా నాయకులు ఎల్లా రాణి, చైతన్య, నూర్జహాన్; రమాదేవి, శ్రీదేవి, జ్యోతి, శైలజ, సిఐటియు విజయవాడ పశ్చిమ సిటీ కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవీంద్రనాద్, జి.ఓబులేసు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి.ప్రసాద్, రవిచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, నాయకులు ఝాన్సీ, ఆశ, సరోజ, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు, సిఐటియు ఏలూరు జిల్లా అధ్యక్షులు రాళ్లబండి లింగరాజు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.భారతి, జిల్లా నాయకులు తులసి, కాకినాడ జిల్లా కార్యదర్శి చక్కల రాజకుమార్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సుందరబాబు, సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి విజయకుమార్, చుట్టగుంట సిగ్నల్ సెంటర్ వద్ద సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు గోపినాయక్, ఐద్వా కృష్ణాజిల్లా నాయకులు జ్యోతి, బసవపూర్ణ తదితరులను అరెస్టు చేశారు. సిఐటియు కాకినాడ జిల్లా సహాయ కార్యదర్శి క్రాంతికుమార్, మైలవరం మండలం ప్రాజెక్టు లీడర్ ఆర్.ఆర్.వి.పుష్పకుమారి గాయపడ్డారు. భవానీపురం ప్రాంతానికి చెందిన సుభాషి, గోదావరి జిల్లాకు చెందిన రూతు సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో ఇద్దరినీ జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు.

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి: సోమవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో దీక్షా శిబిరానికి భారీగా చేరుకున్న పోలీసులు నిద్రపోతున్న అంగన్‌వాడీలను అరెస్టు చేశారు. దీంతో ధర్నా చౌక్ ఒక్కసారిగా రణరంగంగా మారింది. సుమారు రెండు వేల మంది అంగన్‌వాడీలను అక్రమ అరెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ధర్నా చౌక్‌లో సోమవారం మధ్యాహ్నం వరకు పోలీసు బలగాలు మోహరించాయి. **వన్‌టౌన్:** బిఆర్‌టిఎస్ రోడ్డులో అరెస్టయిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు. వివిఎల్ నరసింహారావు, ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి జి. ఓబులేష్. వెంకట సుబ్బయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, సిపిఎం నగరపాల సంస్థ విజయవాడ ఫ్లోర్ లీడర్, సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, ఇవి నారాయణ చౌదరి సూరిబాబుతో పాటు వందలాది మంది అంగన్వాడి కార్యకర్తలను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రానికి కొంతమందిని భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు, అంగన్‌వాడీలను ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించి పలు స్టేషన్లకు తిప్పారు. **మైలవరం:** చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనకుండా ముందస్తుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవిలను ఆదివారం రాత్రి అరెస్టు చేసిన మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మైలవరం పోలీస్‌స్టేషన్లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన వారికి పలువురు సంఘీభావం తెలిపారు. అరెస్టయిన నేతలను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గంగరాజు, వివోఏ సంఘం జిల్లా అధ్యక్షులు ఆళ్ల ఉమాదేవి, సిఐటియు నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపి, యుటిఎఫ్ మైలవరం మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరావు, వసంతరావు, టిడిపి మండల నాయకులు భూదేటి రామారావు పరామర్శించారు. సోమవారం ఆరోగ్య పరీక్షల నిమిత్తం బాబూరావును విజయవాడకు తరలించారు. అరెస్టులకు నిరసనగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇవి ఆంజనేయులు, మండల కార్యదర్శి రావు రమేష్‌బాబు, మైలవరం జి కొండూరు ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శిలు సుధాకర్, బాలకృష్ణ, మహేష్, రైతు సంఘం నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, ఇసాక్, సురేష్ నిరసన తెలిపారు. **తిరువూరు:** అరెస్టులను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ఐద్వా ఆధ్వర్యంలో తిరువూరు బోసుబొమ్మ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ.భద్రం, పంతంగి శ్రీనివాసరావు, మరకాల ఇజ్రాయిల్, ఆకుల రవి, సిపిఐ పట్టణ కార్యదర్శి మాలమాటి ఉదయ్ పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం అంగన్వాడీలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చనుమోలు సైదులు, సయ్యద్ ఖాసిం, వెంకటేశ్వరావు, ఏసోబు, లాజర్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** 17 మంది అంగన్వాడీ కార్యకర్తలను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరి కొంత మందిని జికొండూరుకు తరలించారు. జి కొండూరు పోలీసుస్టేషన్‌లో అరెస్టు అయిన అంగన్వాడీలను హెచ్పీసీఎల్ ఆయిల్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సుందరరావు, హెచ్పీసీఎల్ గ్యాస్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, విటిపియస్ రిటైర్డ్ ఉద్యోగ సంఘాల పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాపూజీ తదితరులు పరామర్శించారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్ద బైటాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల గౌరవ అధ్యక్షురాలు సోమోజు నాగమణి, ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, షేక్ గౌస్ మియా, వివి రాంప్రసాద్, సామ రవి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జగ్గయ్యపేట, షేర్ మొహమ్మద్ పేట రోడ్డుపై సిపిఎం నాయకులు బైటాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు షేక్ మీరా సాహెబ్, కోట రవికుమార్, పుట్టం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** దుందిరాలపాడు ఊటుకూరు గ్రామాల ఐసిడిఎస్ కార్యకర్తలు ఐదు మందిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు స్టేషన్‌కు వెళ్లి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.సీతారామిరెడ్డి, చారి, ఎం వెంకట్‌రెడ్డి, జి వీరభద్రం, ఎం గోపి, ఎం కుటుంబరావు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు:** న్యాయమైన వేతనాల కోసం ఆందోళనలు చేస్తున్న అంగన్వాడీల ఉద్యమంపై ప్రభుత్వం దుర్మార్గమైన ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని సిపిఎం నేత దారా నాగేశ్వరరావు, మండల కార్యదర్శి గురవయ్య పేర్కొన్నారు. అంగన్వాడీలు ధైర్యంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కంచికచర్ల:** కంచికచర్ల మండలం దొనబండ చెక్ పోస్ట్ వద్ద నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి తెల్లవారుజామున ఐదు గంటల నుండి బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు విజయవాడ వైపు వెళ్తున్న వాహనాలను నిలిపి తనిఖీలు చేశారు. ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పది మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం తరువాత వదిలిపెట్టారు. **విస్సన్నపేట:** అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేసి ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరికొందరిని నూజివీడులో అడ్డుకున్నారు.

విజయవాడలో రోడ్డుపై బైఠాయించిన అంగన్‌వాడీలు

మైలవరంలో అరెస్టులు

జగ్గయ్యపేటలో రోడ్డుపై బైటాయించిన అంగన్‌వాడీలు

నాయకులు విడుదల

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యమాన్ని అణచివేసే చర్యలను ఖండిస్తూ జగనన్నకు చెప్పుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాపితంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన అంగన్వాడీలను సోమవారం విజయవాడ ధర్నా చౌక్, రైల్వేస్టేషన్, బిఆర్‌టిఎస్ రోడ్డు, వివిధ ప్రాంతాలలో అరెస్ట్‌చేసి పోలీసులు పలు స్టేషన్లకు తరలించారు. అందులో భాగంగా అంగన్‌వాడీలకు అండగా నిలిచిన సిఐటియు, ఏఐటియుసి నాయకులు 15 మందిని కూడా అరెస్టుచేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం అక్కడి నుంచి భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు సోమవారం రాత్రి సుమారు పది గంటల సమయంలో విడుదల చేశారు. సిపిఎం, సిఐటియు రాష్ట్ర నాయకులు పి. మధు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.వి.ఎల్. నరసింహులు, సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఏఐటియుసి రాష్ట్ర డెప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. వెంకటసుబ్బయ్య, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్, ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు జి. గోపీనాయక్‌తో పాటు మరో ఎనిమిది మంది నాయకులను 41ఎ నోటీసు ఇచ్చి రాత్రి పది గంటల సమయంలో భవానీపురం పోలీసులు విడుదల చేశారు.

పోలీసుల తీరు ఆక్షేపణీయం : బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: అంగన్‌వాడీల జీతాలు పెంచాలని అడిగినందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావుపై 120(బి), 143, 153, 290, 500 అండ్ రెడ్‌విత్ 149/ఐపిసి సెక్షన్లతో సోమవారం సాయంత్రం 3వ అదనపు కోర్టు మెజిస్ట్రేట్ వద్ద పోలీసులు ఆయనను హాజరు పరిచారు. అనంతరం ఆయన బెయిల్‌పై విడుదల చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అక్రమ కేసులతో బెదిరిస్తే భయపడేది లేదని పేర్కొన్నారు. కోటి సంతకాలతో తమన సమస్యలను ముఖ్యమంత్రికి చెబుదామని వచ్చిన అంగన్‌వాడీ వర్కర్లను దారుణంగా అరెస్టు చేయడమే కాకుండా, సూదూర ప్రాంతాల్లో పెట్టడం దారణమన్నారు. మహిళలు అనికూడా చూడాకుండా పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. 40రోజులు నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొండివైఖరి విడనాడకుండా వ్యవహరించడం తగదన్నారు. సమస్యను ప్రభుత్వమే సాగదీస్తున్నది. వెంటనే పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలకు సాధారణ ప్రజలు మద్దతు, సంఘీభావం తెలుపుతున్న వారిపై కూడా పోలీసులు దారుణంగా వ్యవహరించడం హేయమని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయబద్ధమైన అంగన్‌వాడీ వర్కర్ల కోర్కెలను పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ తొలగించి... టెంట్ కూల్చేసి

- విజయవాడ ధర్నా చౌక్ వద్ద చీకట్లోనే అరెస్టుల పర్వం
- తోపులాటలు, పెనుగులాటలతో ఉద్రిక్త వాతావరణం
- విలేకరులు, ఫొటోగ్రాఫర్లపైనా పోలీసు జులుం

ధర్నా చౌక్ వద్ద మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి-విజయవాడ

అంగన్‌వాడీలపై విజయవాడ పోలీసులు కిష్కింధకాండ సృష్టించారు. తీవ్ర భయోత్పాతాన్ని రేపారు. నగర డిసిపి విశాల్ గున్ని, డిసిపి లక్ష్మీపతి, పలువురు ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు, వందల సంఖ్యలో పోలీసు సిబ్బంది మొత్తం వెయ్యి మంది వరకు మూకుమ్మడిగా అంగన్‌వాడీలపై విరుచుకపడి అరెస్టుల పర్వం సాగించారు. భీభత్సకాండ సృష్టించారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము 3 వరకు శిభిరం చుట్టూ వలయంలా ఇనుప బారికేడ్లు పెట్టి, రోప్‌పార్టీల సాయంతో అర్ధరాత్రి 3 గంటల నుంచి 4.30 గంటల వరకు అరెస్టుల పర్వం సాగించారు. చీకటిలోనే దొరికిన వారిని దొరికినట్లు ఈడ్చిపడేశారు. ధర్నా చౌక్‌లోని దీక్షా శిభిరానికున్న విద్యుత్‌ను తీసేసిన పోలీసులు, టెంట్‌ను నిమిషాల వ్యవధిలో తొలగించారు. మైక్‌లు విసిరిపారేశారు. గత ఐదు రోజుల నుంచి దీక్ష చేస్తూ అరోగ్యాలు క్షీణించి, నీరసంగా ఉన్న 15 మంది అంగన్‌వాడీ మహిళలు, నేతలను కనీస కనికరం కూడా లేకుండా, మిగిలిన వేలాదిమంది అంగన్‌వాడీలతో పాటు దీక్షల్లో ఉండి, నీరసంగా ఉన్న వీరిని సైతం పట్టుబట్టి వారందరినీ అతి బలవంతంగా అరెస్ట్ చేసి, చీకటిలోనే బస్సుల్లో ఎక్కించి, ఆయా జిల్లాల సుదూరు ప్రాంతాలకు తరలించారు. ఈ భయానకమైన అరెస్టుల పర్వాన్ని కవర్ చేయడానికి వెళ్లిన విలేకరులను, ఫొటో గ్రాఫర్లను సైతం పోలీసులు అడ్డుకొని, వారి పట్ల అమర్యాదగ ప్రవర్తించడంతో పాటు వారిని సైతం వ్యానుల్లో ఎక్కించే పరిస్థితి దాక వెళ్లింది. దీనిపై విలేకరులు, ఫొటో గ్రాఫర్లు తీవ్ర నిరసన తెలపాల్సి వచ్చింది. నగర డిసిపి విశాల్ గున్ని, ఎసిపిలు సమక్షంలోనే మీడియాపై దాడి చేయడాన్ని ఎపిడబ్ల్యుజెఎఫ్, ఇతర సంఘాలు సైతం తీవ్రంగా ఖండించాయి. ఆదివారం సాయంత్రానికే రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి భారీ మొత్తంలో తరలి వచ్చిన అంగన్‌వాడీలు ధర్నా చౌక్ ప్రధాన రహదారిపై వేలాది మంది పరదాపట్టలు వేసుకొని నిద్రించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం, డిజిపి, నగర పోలీసు కమిషనర్ ఇతర పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసి, వెయ్యి మందికి పైగా పోలీసులను రంగంలోకి దించి, మూకుమ్మడిగా అంగన్‌వాడీలను అరెస్ట్ చేయడానికి గంటన్నరకు పైగా పట్టింది. రోడ్డుకు ఇరువైపుల అటు-ఇటు రోప్ పార్టీల సాయంతో భారీ మొత్తంలో అంగన్‌వాడీలను పదుల సంఖ్యలో ఉన్న ఆర్టీసి, ఇతర ప్రయివేటు వాహనాల్లోకి అతి బలవంతంగా ఎక్కించి, ఇతర జిల్లాలకు తరలించారు. అరెస్టుల సందర్భంగా పోలీసులకు, అంగన్‌వాడీలకు తీవ్రమైన పెరుగులాట, తోపులాట, తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. బలవంతంగా అరెస్టుల సమయములో మహిళలను ఈడ్చిపడేయడంతో పలువురికి బయటకు కనపడని దెబ్బలు తగిలాయి. ఈ ఘర్షణలో పలువురు స్పృహ తప్పి పడిపోయారు. పెనుగులాటలో చెప్పులు పోవడం, బట్టలు చినిగిపోవడం, ఒక రకమైన భయానక వాతావరణం నెలకొన్నది. ప్రజాస్వామిక పద్ధతిలో, అత్యంత భీభత్సమైన వాతావరణంలో అందరినీ అరెస్ట్ చేసిన తరువాత అదొక విజయంగా పోలీసు ఉన్నతాధికారులు వారి సిబ్బందికి తెలియజేయడం గమనార్హం. చీకటిలో ఏమి జరుగుతుందో తెలియని భయానక వాతావరణంలో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది.

జగ్గయ్యపేటలో 2,02,407 మంది ఓటర్లు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 222 పోలింగ్ స్టేషన్ లలో జగ్గయ్యపేట పట్టణం, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలతో పాటు నందిగామ మండలంలోని ఏటిపట్టు గ్రామాల ఓటర్లు తుది జాబితా అనుసరించి మొత్తం 2,02,407 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారి సోమవారం తెలిపారు. వీరిలో పురుష ఓటర్లు 97,229, మహిళా ఓటర్లు 1,05,166, థర్డ్ జెండర్ ఓటర్లు 12 గలరు. జగ్గయ్యపేట పట్టణం 42,952, జగ్గయ్యపేట మండలం 53,450, వత్సవాయి మండలం 49,310, పెనుగంచిప్రోలు మండలం 41,391, నందిగామ మండలంలోని ఏటిపట్టు గ్రామాలు 15,304 మంది ఓటర్లు ఉన్నారు.

వాటర్ ఫౌంటైన్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ హాస్పిటల్ అని విధాలుగా అభివద్ధి చేస్తున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ప్రధాన గేట్ వద్ద 13లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ఫౌంటెన్ ను రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య రంగలో దేశంలో ఎక్కడ లేని విధంగా విప్లాత్మకమైన సంస్కరణలు చేపట్టారని తెలిపారు. దానిలో భాగంగా జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ ను ఇప్పటికే 3కోట్ల రూపాయలతో ఆధునీకరణ చెప్పడడంతో పాటు 30పడకలు నుండి 50 పడకలు పెంచము అన్నారు. అలాగే 30 లక్షల రూపాయలతో హాస్పిటల్ నందు అంతర్గత సీసి రోడ్లు నిర్మాణం, మార్చురీ, డైనింగ్ హాల్, ఇన్ ఔట్ గేట్లు ఏర్పాటు చెయ్యండి జరిగింది అని అన్నారు. హాస్పటల్ కు వచ్చిన వారికి ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు 13 లక్షల రూపాయలతో నూతనంగా వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేశాం అన్నారు. రానున్న రోజుల్లో జగ్గయ్యపేట పట్టణంతో నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు మరింత కషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిబాబు, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్ ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కౌన్సిలర్లు పందుల రోశయ్య, వట్టెం మనోహర్, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకష్ణ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు తక్షణమే పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: స్పందన ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ప్రతి ఆర్జీకి పరిష్కారం చూపాల్సిన భాధ్యత సంబంధిత అధికారులపై ఉందని సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో స్పందన ద్వారా 106 ఆర్జీలను స్వీకరించడం జరిగిందని ఆర్జీలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నటనట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్వీకరించిన 106 ఆర్జీలలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 50 ఆర్జీలు ఉన్నాయన్నారు. పోలీస్ శాఖకు సంబంధించి 18, యంఎయుడి 6, సర్వే సెటిల్‌మెంట్ 3, కో-ఆపరేటివ్ 2, హౌసింగ్ 2, సమాచార శాఖ 1, పంచాయతీరాజ్-4, ఎంప్లాయిమెంట్ 2, హెల్త్ 3, దేవాదాయ శాఖ 1, విద్యా 1, బిసి వెల్ఫేర్ 1, డిఆర్‌డిఏ 1, డ్వామా 1, విభిన్న ప్రతిభావంతులు 2, మైయిన్స్ 2, పశుసంవర్ధక 1, విద్యుత్ 2, పౌర సరఫరాలు-2, కాల్యుష నివారణ 1 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలకు సంబంధించి ఆర్జీలకు ఆయా శాఖల అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనకు 22 అర్జీలు

సమస్యల పరిష్కారానికి చర్యలు వెంటనే తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పేర్కొన్నారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఆయా ప్రాంతాల నుంచి ప్రజలు వారి వారి సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ పరిధిలోని సమస్యలను అర్జీ రూపంలో సమర్పించగా సంబంధిత అధికారులు ఆ సమస్యకు సత్వర పరిష్కారం అందించాలని కమీషనర్ ఆదేశాలు ఇచ్చారు. ఇంజనీరింగ్ విభాగానికి 5, టౌన్ ప్లానింగ్ 12, రెవిన్యూ 2, హెల్త్ -1, ఎస్టేట్ 2, మొత్తం కలిపి 22 అర్జీలు, ప్రజలు నుండి అధికారులు దరఖాస్తు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

27న వత్సవాయి మండల సమావేశం

ప్రజాశక్తి-వత్సవాయి: ఈ నెల 27న సాధారణ సమావేశం, వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 27వ తేదీన సాధారణ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు కొలుసు రమాదేవి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎం రమేష్ బాబు తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, సొసైటీ అధ్యక్షులు, తప్పక హాజరు కావాలని కోరారు.

భూములకు రక్షణ కల్పించాలని దళితుల వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన దళితులు మండలంలోని చిల్లకల్లు గ్రామ రెవెన్యూ పరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 133/2, 133/3, 269 మరియు 127, 01 నుండి 8 వరకు గల 70.28 ఎకరాల భూమికి సంబంధించి రీ సర్వే చేయించి భూస్వాముల ఆగడాల నుండి రక్షణ కల్పించాలని సోమవారం జగ్గయ్యపేట మండల తాహాసిల్దార్ ఎం సూర్యారావు కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భీమవరం గ్రామ దళితులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు 1974 సంవత్సరంలో అసైన్డ్ చేసి భూమిని పంపిణీ చేశారని, ప్రస్తుతం సాగు చేస్తున్న భూమిని కొందరు భూస్వాములు ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆ భూస్వామి మాలో మాకు ఐక్యత దెబ్బతీసి భూమిలోకి అక్రమంగా ఆక్రమించి మాపై దౌర్జన్యం చేస్తూ అనేక తప్పుడు కేసులు మాపై భరాయించారని, అయిన వాటిని తట్టుకొని నిలబడ్డామని, మా భూములకు సంబంధించి హద్దులు చెరిపేసారని, దీనితో ఎవరు భూమి ఎంత అనేది అర్థం కావడం లేదని 9/ 77 చట్టం ప్రకారం ఇచ్చిన ఆ భూములకు రీ సర్వే చేసి మా భూములకు హద్దులు చూపి భూస్వాముల ఆగడాల నుండి మాకు రక్షణ కల్పించి మా భూమి అభివద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామ రవి తదితరులు పాల్గొన్నారు.

'సెంట్రల్' సమస్యలపై దృష్టి : వెలంపల్లి

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: సెంట్రల్ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుతో సెంట్రల్ వైస్సార్సీ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు సోమావారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కార్పొరేటర్లు కలెక్టర్ దష్టికి తీసికోచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడితు స్థానిక ప్రజాప్రతినిధులు తమ దష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కషిచేస్తున్నట్లు తెలిపారు. వెలంపల్లి మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలపై చర్చించమన్నారు. ఓటీఎస్ పట్టాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ,గుణదల ఆర్‌వోబీతో పాటు పలు భూ అంశాలపై చర్చించమన్నారు.నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికే 22ఏ నుంచి తొలగించిన సర్వే నంబర్ల వివరాలను లబ్ధిదారులకు తెలియజేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, జెసి పి.సంపత్ కుమార్, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి పాల్గొన్నారు.

పతకాల సాధనకు కష్టపడాలి

ప్రజాశక్తి-నందిగామ: తుర్లపాడు గ్రామం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని), మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నందిగామ,జగ్గయ్యపేట నియోజకవర్గముల స్థాయిలో గ్రామంలో ఈ నెల 17, 18,19 వ తేదీలలో నిర్వహించబడిన కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు స్థానిక తెదేపా నేతలు మరియు కేశినేని ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,మేకల సుధాకర్, నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోట వీరబాబు, గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర బిసి.సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మనబోతుల శ్రీరామ్,యసి.సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి జక్కుల రామారావు, మరియు తుర్లపాడు గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదిమూలం నరేంద్ర, దాసరిసెట్టి నరసింహారావు, పిడుగు రామకృష్ణ, ఆదిమూలం అప్పారావు, వేల్పుల రాంబాబు, పోలినేడి విజయకృష్ణ, ఆదిమూలం రమేష్, దాసరి వెంకయ్య, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మీడియాపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించిన జర్నలిస్టు సంఘాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆదివారం అర్ధరాత్రి విజయవాడ ధర్నా చౌక్ లో అంగన్వాడి వర్కర్స్ పై పోలీసులు దౌర్జన్యంగా విరుచుకుపడి అరెస్టు చేస్తున్న సందర్భంగా వార్తల కవరేజ్ కి వెళ్ళిన విలేకరులు ఫోటోగ్రాఫర్లపై విజయవాడ డిసిపి విశాల్ గున్ని నాయకత్వంలో పోలీసులు పెద్ద ఎత్తున దౌర్జన్యానికి పాల్పడడాన్ని పలు జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు, చందు జనార్ధన్, విజయవాడ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, ఆర్.సూర్యకిరణ్, ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఏచూరి శివ, సీహెచ్.రమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. విజయవాడ చరిత్రలోనే విలేకరులపై ఇంత పెద్ద ఎత్తున పోలీసులు దౌర్జన్యానికి పాల్పడడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ రాముసు పోలీసు వాహనంలో ఎక్కించి ఆ తరువాత విడిచి పెట్టారని, ప్రజాశక్తి విలేకరి రాజు పట్ల, మరో ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ రమణ పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. మీడియాపై దౌర్జన్యానికి పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

IN THE COURT OF THE MVACT CUM XXIV ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.P.No. : 1063 of 2021

Between:
G.Parvathi and Others **...Petitioners**
AND
G.Siva Venkata Satyanarayana and others **...Respondents**

To
V. Edukondalu S/o Venkateswara Rao Aged 50 years Occ:Driver, R/O. 32-42/28, Coco cola Maruthi Nagar, Vijayawada Urban, Krishna Dist-520010.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name **G. Appa Rao,** in a motor vehicle accident which occurred on 21-01-2021 under the limits of P.S. Machavaram.

The above case is posted to 07-02-2024, at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on the specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioner
Cell: 9848052455, 9848051707

ప్రకటన

నా క్లయింట్ కృష్ణాజిల్లా, ఆగిరిపల్లి మండలం, కె.సూరవరం గ్రామ కాపురస్తులు షేక్ మస్తాన్ సాహెబ్ గారి కుమారులు షేక్ కరీముల్లా గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారంగా తెలియజేయునది ఏమనగా - గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు నా క్లయింట్ వారి అమ్మగారి ద్వారా దఖలు పొందిన (ఉర్దూలో వ్రాయబడిన) ను నా క్లయింట్ కలర్ జిరాక్స్ కాపీ తీయించుకొనే నిమిత్తం ది.12-1-2024న వారి ఇంటి నుండి గన్నవరంనకు వచ్చే సమయంలో గన్నవరంలో జారి పడిపోయినవి. ఎక్కడ వెతికిననూ దొరకలేదు. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు. సెల్ నెం. 7659897803.

ఇట్లు
కంభంపాటి ప్రతిభారాణి, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్ / నోటరీ,
గన్నవరం, కృష్ణాజిల్లా.
సెల్ : **94406 44148**

NOTICE UNDER ORDER 21 RULE 35 CPC
శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 33/2019 O.S. No. 46/2007

తిరువీధి @ రవి క్రింది వెంకటర్నం .. DHR/వాది
వర్సెస్
ఊటుకూరి గాలెయ్య వగైరా ... JDRS/ప్రతివాదులు

To:
JDR1 ఊటుకూరి గాలెయ్య, S/o. లేటు పిచ్చయ్య, అంబికా రెడిమెడ్ షాపు, శేషమహల్ ఎదురు, ఒకటవ టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరు **DHR, E.P** లో పరిహారము కోరి మీపై **E.P** దాఖలు చేసి ఉన్నాది. కనుక మీకు ఏమైన ఆ క్షేపణలు ఉన్నచో **తే.16-2-24** ది ఉదయం గం॥10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

వాయిదా తేది : 16-02-2024

స్థలం: దరిశి
తేది: 19-01-2024

ఇట్లు
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 37 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Railway Road, Kavali, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Shaik Meeravali** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Shaik Meeravali,** S/o **Lal,** Occ: Business., resident at 64-9-11, Raghava Nagar, Patamata Lanka, Venkateswarapuram, Vijayawada -520010 (urban), Krishna District.
Opp-2. **Chinthapalli Bhargava Kumar,** S/o **Venkateswara Rao,** Occ: Business., resident at 4-1-14/5, Anjaneya Vaagu, 2nd Town Police Station, Kothapet, Vijayawada-520001, (urban), Krishna District.
Opp-3. **Gunthi Krishna Babu,** S/o **Subba Rao,** Occ: Business., resident at 1-5-6-59/105, Tamina Krishnaiah Street, Near Sai Ram Theater, Chitti Nagar, Vijayawada-520009, Krishna District.
Opp-4. **Gunturu Prasad,** S/o **Srinivasa Rao,** Occ: Agent, resident at 31-24-1684, Aurandel Pet, 18th line, Guntur-522601, AP.
Opp-5. **Sonti Radha Krishna,** S/o **Venkateswara Rao,** Occ: Business., resident at 41-28-113, Ground Floor, Maadamsetty Seetharamaiah Street, Rani Gari Thota, Vijayawada -520002, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 42 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Kanuri Lakshmi Durga** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Kanuri Lakshmi Durga,** D/o **Venkata Sivaram Prasad,** Occ: Computer Operator, Sri Anu Publications, Vijayawada-522001, Krishna District, resident at D.No.45-8-1, Santhi Nagar, Near Pitchamathalli Temple, Machavaram Town, Machavaram-520004, Krishna District.
Opp-2. **Kurapati Vara Prasad,** S/o **Emmanel,** Occ: Typist-A Section, Collector Officer-522004, Guntur District., resident at D.No.126-7-738, Saraswathi School Road, Gorantla-522034, Krishna District.
Opp-3. **Krothapalli Jaya Kumar,** S/o **Babji Kristopher,** Occ: Junior Asst. Primary Health Center, Sirigiripadu (Tribal), Veldurthi Mandal-522613, Guntur District. resident at D.No.756, 10th Lane Rajeev Gandhi Nagar, Bank Colony, Reddy Palem Road, Guntur - 522002, Guntur District.
Opp-4. **Kota Lakshmaiah,** S/o **Ismail,** Occ: Record Asst. Z.P. High School, Nandigama - 521185, Krishna District., resident at D.No.21-169, Penamaneni Koteswara Nagar, Nandigama-521185, Krishna District.
Opp-5. **Kanuri Sujatha,** W/o **Venkata Sivaram Prasad,** Occ: Nurse Tammineni Hospital., resident at D.No.45-8-1, Santhi Nagar, Near Pitchamathalli Temple, Machavaram Down, Machavaram - 520004, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 68 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Tokala Srinivasa Rao** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Tokala Srinivasa Rao,** S/o **Kotaiah,** Occ: Cashier cum Supervisor., Basaveswara Filling Station, Vijayawada - 520015, Krishna District., resident at Plot No.27, New Colony, Mellampudi, Near Sub Station, Chirravuru-522303, Guntur District.
Opp-2. **Ragula Naresh,** S/o **Kattaiah,** Occ: Packing Incharge (Mechanical)., T.S.D.D.C.F. Limited, Hyderabad, Hyderabad, Warangal District., resident at D.No. 11-21-56/A, Kashibugga, Warangal District-506002.
Opp-3. **Jettaboina Kumara Swamy,** S/o **Uppalaiah,** Occ: Secondary Grade Teacher, Govt. High School, Charbouli, L.B Nagar - 506002, Warangal District., resident at D.No. 20-1-10, Mudhiraj Street, West Fort, Warangal District-506005.
Opp-4. **Dunnala Srinivas,** S/o **Raghavulu,** Occ: Record Assistant, Government Aided Vani Nikethan High School, Labour Colony-506002, Warangal District., resident at D.No. 19-6-153, Near Ramalayam Temple, Rangashaipeta-506005, Warangal District-506002.
Opp-5. **Bhukya Nageswara Rao,** S/o **Kokkya,** Occ: Branch Manager at Sri Sai Anjana Chit Funds India Pvt. Ltd., Vijayawada Branch, Gandhi Nagar, Post Office, Near Hollywood Shoe Mart, Vijayawada - 520008, Krishna District. resident at D.No.5-54/A, Gollamandala Thanda-521227, A.Konduru Mandal, Vijayawada, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 64 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Pabbisetty Hima Bindu** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Pabbisetty Hima Bindu,** W/o **Srinivas,** Occ: Business., resident at 1-3-47A, Four Pillar Center, Vidyadharapuram, Vijayawada (urban), Krishna District-520012.
Opp-2. **Kurapati Srinivasa Kumar,** S/o **Venkateswara Rao,** Occ: Business., resident at 21-9-29/A, Ammiraju Veedhi, Muthyalampadu, Satyanarayanapuram, Vijayawada (urban), Krishna District-520011.
Opp-3. **Chakka Durga Bhavani,** W/o **Channa Subba Rao,** Occ: Business., resident at 23-11-23, NRP Road, Gandhi Nagar, Ward -43, Vijayawada (urban), Krishna District-520003.
Opp-4. **Pabbisetty Srinivas,** S/o **Satyanarayana,** Occ: Private Employee., resident at 23-17-9A, School Street, Satyanarayana Puram, Vijayawada (urban), Krishna District-520011.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

PUBLIC NOTICE

Notice is hereby given to the public at large that my client by name Mr. Gadde Venkata Rao son of Subba Rao, has agreed to purchase the convey the below mentioned property from the Axis bank, Vijayawada Branch by way of Auction conducted by Axis bank on 19-1-2024, as he is obtained highest bidder of the said auction. All the persons having any claim, right, title, interest in or against byway of inheritance, mortgage, possession, sale, Gift, lease, tenancy, lien, charge, trust or easement or otherwise howsoever are hereby required to make the same known to the undersigned having office at Door NO. 3-57, main road, Pedaprolu village of Mopidevi Mandal, Krishna district, Pin. 521125, cell No. 9505027579. Within the 15 days from the date hereof, failing which the claim of such person will be deemed to have been waived and/or abandoned or given up and the same shall not be entertained thereafter and sale shall be completed between the banker and my client.

SCHEDULE OF THE PROPERTY ABOVE REFEREED TO

SCHEDULE-A

All that piece and parcel of an extent of 474 Sq. Yard of site together with RCC residential apartment complex consisting ground, first, second, third floor and fourth floors, in R. S. No. 367/5,6, 376 of Municipal ward No 32/2, old assessment No.35545/8/A/2, subsequent Assessment No. 286016, New Assessment No. 107345137, Door No. 48-16-11/B, plot No. 133 and 134 as per the approved lay out Plan LRS No. c2-1166/2008. Situated at Kameneni Nagar, Gunadala, Vijayawada, within the limits of Vijayawada Municipal corporation, within the jurisdiction of office of the district registrar (Gunadala) Vijayawada, east, Vijayawada East registration district, NTR district, being bounded by.
East: 33-0 Feet wide Municipal corporation road 82-0 Feet.
South: 33-0 Feet wide Municipal corporation road 52-0 Feet.
West: property of Gandhi residency 82-0 feet
North: Property of other sold by Nalluru 52-0 Feet
In between those boundaries an extent of 474 Sq yards or 396.325 Sq. Mtrs of site in which an undivided and unspecified joint right comes to an extent of 40 Sq. Yard or 33.445 Sq. Mtrs of site right only.

SCHEDULE-B

In the total site of schedule - A an apartment complex constructed in the name and style of "Gandhi Homes" in which flot No. 101 in Ground floor with the following boundaries:-
East: Open to sky. South: passage
West: open to sky. North: open to sky.
Within the above four boundaries with a Plinth Area of 1185 Sq feet including common area with joint right in common area and parking are of 100 Sq-feet.

SD/. SRIPATHI BALASUBRAHMANYAM, M.B.A LLB
Advocate
DT :-22-01-2024 **PEDAPROLU (PO) Mopidevt (Md) Kristina Dt.,**
Vijayawada. **Cell: 9505027579**

NOTICE
IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE AT MADHIRA
O.S.NO: 236 OF 2021

Between :
Vemula Anantha Rao ... Plaintiff
And
Gangavarapu Chinna Konda Reddy ..... Defendant

To
Thallapureddy Koteswara Reddy, S/o Venkateswara Reddy, Age: 41 years, D.No. 20-791, Yanamalakuduru (V), Penamaluru Mandal, Krishna district.

Take Notice that the above named Plaintiff filed the above suit against the defendant for Specific Performance of Contract and your name has been impleading as defendant no.2 in the above suit, the same was posted on 16-02-2024 for your appearance. You are hereby Ordered to appear in person or through an advocate on 16.02.2024 at 10.30 A.M. before this Court, otherwise the matter will be determined as EXPARTE.

\\ BY ORDER OF THE COURT //

Madhira,
Date : 22.01.2024

PALLAPOTHU KRISHNA RAO
ADVOCATE, MADHIRA
Cell No. : 9440317553

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కం అ.జు.ఫ.క్లా.మె. రామచంద్రాపురం కోర్టులో
O.S.No.208/2022

BETWEEN:
ద్వారంపూడి వీర్రాఘవరెడ్డి .... వాది
మరియు
D1) కనగాల ద్వారకామాయి D/o.కనగాల శ్రీనివాస ప్రసాద్, హౌస్ నెం.1-90,పెనుగంచిప్రోలు రోడ్, నియర్ సచివాలయం, మక్కపేట,వత్సవాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా, సెల్: 7382756094.... 1వ ప్రతివాది

పై నంబరు గల దావాలో వాది మీకు కోర్టు వారి వుత్తర్వులు ప్రకారం దావా సమన్లు కోర్టు నుండి మరియు REGISTERED POST ద్వారా పలుమార్లు మీకు పంపడం జరిగినది. మీరు సమాన్లను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని శ్రీ కోర్టువారు వుత్తర్వులు ఇస్తూ ది.05-02-2024 సం. తేదీ వాయిదా రోజు ఉ.10.30 ని. లగాయతు మీరుగాని మీ తరపు న్యాయవాది గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని ఎడల సదరు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ:05-02-2024

పి.ఎస్.రవిశంకర్, (P.S.R.S)
అడ్వకేట్, రామచంద్రాపురం,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్ :9908648899

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కం అ.జు.ఫ.క్లా.మె. రామచంద్రాపురం కోర్టులో
I.A.NO.229/2022 in O.S.NO.208/2022

BETWEEN:
ద్వారంపూడి వీర్రాఘవరెడ్డి .... వాది/పిటీషనర్
మరియు
R1) కనగాల ద్వారకామాయి D/o.కనగాల శ్రీనివాస ప్రసాద్, హౌస్ నెం.1-90,పెనుగంచిప్రోలు రోడ్, నియర్ సచివాలయం, మక్కపేట,వత్సవాయి మండలం ఎన్టీఆర్ జిల్లా, సెల్: 7382756094
.... 1వ ప్రతివాది/1వ రెస్పాండెంట్

పై నంబరు గల దావాలో వాది/పిటీషనర్ మీకు కోర్టు వారి వుత్తర్వులు ప్రకారం నోటీసు కోర్టు నుండి మరియు REGISTERED POST ద్వారా పలుమార్లు మీకు పంపడం జరిగినది. మీరు నోటీసును తీసుకోకుండా కాలయాపన చేయుచున్న%శీ%దున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని శ్రీ కోర్టువారు వుత్తర్వులు ఇస్తూ ది.05-02-2024 సం. తేదీ వాయిదా రోజు ఉ.10.30 ని. లగాయతు మీరుగాని మీ తరపు న్యాయవాది గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని ఎడల సదరు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ:05-02-2024

పి.ఎస్.రవిశంకర్, (P.S.R.S)
అడ్వకేట్, రామచంద్రాపురం,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్ :9908648899

బస్సుల్లో తిప్పుతూ...

• పలు పోలీస్‌స్టేషన్లకు అంగన్‌వాడీల తరలింపు • ప్రజాసంఘాల నాయకుల ఖండన

పెదపారుపూడి పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కలక్టరేట్(కష్ణా) : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పార్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 42 వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వంతో పలు దఫాలుగా జరిగిన చర్చలు విఫలం కావడంతో పోరాటంలో భాగంగా ఇటీవల కాలంలో కోటి సంతకాల సేకరణ పూర్తి చేశారు. అంగన్వాడిలు రాష్ట్ర సంఘం సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు ఆదివారం అర్ధరాత్రి నుండి విజయవాడకు చేరుకున్నారు. అయితే ప్రభుత్వం దుర్మార్గంగా అర్ధరాత్రి నుండి ఆ ప్రాంతంలో కరెంటు తీసివేసి లైట్లర్పేసి వివిధ జిల్లాల అక్కడికి చేరుకున్న వేలాది మంది అంగన్వాడి కార్యకర్తలతో పాటు వారికి మద్దతుగా వచ్చిన సిపిఎం, సిఐటియు, ఏఐటియుసి, నాయకులను ఆర్‌టిసి బస్సుల్లో మచిలీపట్నంలోని తపసిపూడి గ్రామంలో ఉన్న జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. అయితే అక్కడకు చేరుకున్న కార్యకర్తలు శిక్షణ కేంద్రంలో బయటాయించి ప్రభుత్వానికి ,జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దీంతో పోలీసులకు అంగన్వాడీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తీసుకొచ్చిన అంగన్వాడీ కార్యకర్తలను కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా వారిని తీవ్రంగా ఇబ్బంది పెట్టినట్లు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. తెల్లవారుజాము మూడు గంటల నుండి బస్సుల్లో తిప్పుతూ ఇక్కడికి తీసుకువచ్చి కనీసం తాగడానికి మంచినీళ్లు ఇవ్వకుండా , భోజనం పెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. అనంతరం వారిని తిరిగి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పడంతో వారు వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో పోలీసులు బలవంతంగా అంగన్వాడి కార్యకర్తల సంఘ నాయకులను, కార్యకర్తలను మద్దతుగా వచ్చిన సిఐటియు, సిపిఎం నాయకులను ఇడ్చుకుంటూ అరెస్టు చేసి బస్సుల్లో ఎక్కించారు. అయితే ఈ ఘటనలో కొంతమంది పోలీసులు అత్యుత్సాహం చూపించడంతో సిఐటియు నాయకులు ఏ.కమల తో పాటు మరి కొంత మంది అంగన్వాడి కార్యకర్తలు బట్టలు చిరిగి పోయాయి.పోలీసులు వ్యవహరించిన తీరును సిపిఎం, సిఐటియు నాయకులు తీవ్రంగా ఖండించారు. **ప్రజాశక్తి-గన్నవరం** : తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం అంగన్వాడీలు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, ఆయాలను పోలీసులు అరెస్టు చేసి రెండు బస్సులో గన్నవరం స్టేషన్‌కు తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాధాకష్ణ, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి, మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు, మరో 60 మంది అంగన్వాడీలు ఉన్నారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఆందోళన జరిపారు. పోలీసుల వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా కలిసిన వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ.. అంగన్వాడీలకు శ్రమకు తగ్గిన వేతనం ఇవ్వమంటే, సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం దారుణమన్నారు. పోరాటాలను పోలీసులతో ఆపలేరని హెచ్చరించారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : చలో విజయవాడ కార్యక్రమానికి వెళుతున్న బాపట్ల జిల్లా రేపల్లె, చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన అంగనవాడి కార్యకర్తలు, ఆయాలను శ్రీకాకుళం వద్ద అరెస్ట్ చేసి చల్లపల్లి స్టేషన్ కు తరలించారు. అంగన్వాడీ అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : కోనసీమ జిల్లా రాజోలు ప్రాజెక్ట్ కేసనపల్లి నుండి బంటుమిల్లి మీదగా విజయవాడ వెళ్తున్న అంగన్వాడీ టీచర్స్ గడ్డం గజలక్ష్మి, జె ఈశ్వరి, అడబాల సత్యమ్మ, అడబాల సత్యమని, ఎండపల్లి లక్ష్మిలను బంటుమిల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టైన అంగన్‌వాడీలను సిఐటియు నాయకులు కొమ్మలపాటి రవి తదితరులు పరామర్శించారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : మండలంలోని అంగన్వాడీ వర్కర్లను తోట్లవల్లూరు పోలీస్ సిబ్బంది అరెస్టు చేసి నిర్బంధించారు. సోమవారం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లనున్న అంగన్‌వాడీలను పోలీస్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు అంగన్వాడి వర్కర్ల ఇళ్లకు ఉదయాన్నే ఐదు గంటల సమయంలో వెళ్లి హౌస్ అరెస్టు చేశారు. అనంతరం వారిని నిర్బంధించి తోటలోవెళ్లూరు పోలీస్ స్టేషన్కు తరలించారు. మధ్యాహ్నం రెండున్నర మూడు గంటల సమయంలో వారిని విడిచిపెట్టారు. సిఐటియు మండల కార్యదర్శి వి స్వరూపరాణి, సేలం ప్రకాష్ రావు, జుజ్జువరపు యోసేపు తదితర సిఐటియు నాయకులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** అంగన్ వాడీలు విజయవాడ బయలుదేరక ముందే అర్ధరాత్రి పోలీసులు వారికి నోటీసులు అందజేసి వారి ఇళ్ల ముందు కాపలా ఉన్నారు. గుడ్లవల్లేరు సిపిఎం కార్యాదర్శి బివి శ్రీనివాస్, మత్రాపు లక్ష్మి, సమీమ్ ఇళ్ల వద్ద రాత్రి పోలీసులు కాపల ఉండి ఉదయమే అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మోటూరు సెక్టార్ అంగన్‌వాడిలు విజయవాడ బయలు దేరి వెళుతుండగా ఎఎన్‌ఆర్ కళాశాల వద్ద వారిని అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఉదయం 9.30 గంటల వరకు అంగన్‌వాడిలు విధుల్లోకి చేరుతారేమోనని సూపర్‌వైజర్లు వేచి చూశారు. ఒక్కరూ కూడా విధుల్లోకి హాజరు కాలేదు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు మండలంలోని ప్రొద్దుటూరు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు వాహనాలను ఆపి అంగన్‌వాడీ కార్యకర్తలను రాయల్ ఏసీ కన్వెన్షన్ హాల్లో సాయంత్రం 6 గంటల వరకు నిర్బంధించి తర్వాత పంపించి వేశారు. అలాగే సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు తాడంకి నరేష్‌ను ఆదివారం సాయంత్రం విజయవాడలో అదుపులోకి తీసుకున్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : అంగన్వాడీల చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతులు లేవంటూ మోపిదేవి మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి బండి ఆదిశేషు ను మోపిదేవి పోలీసులు ఆదివారం రాత్రి గహ నిర్బంధం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి అంగన్వాడి వర్కర్లు మోపిదేవి కష్ణా నది కరకట్ట వెంట విజయవాడ వెళ్తుండగా మోపిదేవి పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌లో కూర్చొబెట్టారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : విజయవాడకు బయలుదేరిన అంగన్వాడీ కార్యకర్తలను ఆయాలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎక్కడికి అక్కడ ఆటోలను బస్సులను ఆపి అందులో ప్రయాణిస్తున్న అంగన్వాడీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడంతో పాటు ఆదివారం తెల్లవారుజామునుండే సిఐటియు నాయకులు సిపిఎం నాయకులు వివిధ ప్రజాసంఘాల నాయకులకు కూడా నోటీసులు ఇచ్చి అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలను టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు తదితరులు వెళ్లి వారిని పరామర్శించి సంఘీభావం తెలిపారు. అదే విధంగా జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు పోలీస్ స్టేషన్కు వెళ్లి అరెస్టు చేయబడ్డ కార్యకర్తలకు మద్దతు తెలిపారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు** : జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ ఉద్యోగులను, సిఐటియు నాయకులను అరెస్ట్ చేసి బస్సు ద్వారా 60 మందిని ఉంగుటూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చిన విషయం తెలుసుకున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి, సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, సలీం,పులి శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి కె రామరాజు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు రాజేష్ తదితరులు పరామర్శించారు. అరెస్టు అయిన వారిలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్, కష్ణాజిల్లా సిఐటియు నాయకులు బేతా శ్రీనివాసరావు, ఎం పోలినాయుడు, ఆర్ సి పి రెడ్డి,జయరావు వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయకులు కోట కళ్యాణ్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎల్పర్ సీనియర్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ సుప్రజా తో సహా 60 మంది ఉన్నారు. వీరందరినీ రాత్రి 8 గంటలకు విడుదల చేశారు.**ప్రజాశక్తి- పెదపారుపూడి** : విజయవాడ బయలుదేరిన పెడన మండలానికి చెందిన నలుగురు అంగనవాడివర్కర్లను పెదపారుపూడి పోలీస్లు అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకుని పెదపారుపూడి మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పలపాటి అనూష వెళ్లి వారికి మద్దతు తెలియజేశారు. అరెస్టు చేసిన వారిని సాయంత్రం 5 గంటలకు విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జి ధనలక్ష్మి, కే లక్ష్మి ,వి వాణి ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : అంగన్వాడి న్యాయమైన కోరికలను ప్రభుత్వం చేర్చాలని సిపిఎం నాయకులు కోసూరు శివ నాగేంద్ర అన్నారు. సోమవారం పమిడి ముక్కల పోలీస్ స్టేషన్లో ఉన్న అంగన్‌వాడీలను తెలుగుదేశం పార్టీ, సిపిఎం నాయకులు పరామర్శించారు. కాగిత గోపాలకృష్ణ, జక్క శ్రీనివాసరావు, రాజులపాటి రామాంజనేయులు, చౌరగుడి సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి, పమిడిముక్కల సర్పంచ్ ముళ్లపూడి సునీత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి గీతాంజలి శర్మ

రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇటీవల తుపానుకు జిల్లాలో దెబ్బతిన్న వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు తగిన న్యాయం చేస్తామని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశపు మందిరంలో కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వరి కుప్పల మీద ఉన్న ధాన్యమునకు నూర్పుళ్ళు చేపట్టే విధంగా రైతులను అవగాహన పరచాలని అధికారులకు సూచించారు. కొంతమంది రైతులకు ధాన్యం బకాయిలు రావాల్సి ఉందని జేసీ దష్టికి కమిటీ సభ్యులు తీసుకురాగా, రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి ఇప్పటి వరకు రూ.637 కోట్లు రైతుల ఖాతాలకు నగదును చెల్లించడం జరిగిందని, సాంకేతికమైన సమస్యల వల్ల పెండింగ్ ఉన్న ఖాతాలకు త్వరలో జమ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు మాట్లాడుతూ ఆక్వా జోను పరిధిలో ఉండి అర్హత గల ఆక్వా రైతులకు విద్యుత్తు రాయితీలను అందించాలని, అదేవిధంగా రైతు భరోసా కేంద్రం పరిధిలో పశువులకు వైద్య సేవలు అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.రాజు, కమిటీ సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విధుల నుంచి వాలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామ సచివాలయ పరిధిలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న కొక్కిలిగడ్డ సుధాకర్ బాబును విధుల నుండి తొలగిస్తూ మోపిదేవి ఎంపీడీవో కే శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. పెదప్రోలు గ్రామం చైతన్య నగర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డిసెంబర్ 31 రాత్రి గ్రామానికి చెందిన పలువురు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుంటుండగా గ్రామ సచివాలయం 28వ క్లస్టర్ వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న కొక్కిలి గడ్డ సుధాకర్‌బాబు తన అనుచరులతో దాడి చేసి దంపతులను గాయపరిచారని మోపిదేవి పోలీస్ స్టేషన్లో అప్పట్లో ఎఫ్‌ఐఆర్ నమోదు అయింది. దీంతో మచిలీపట్నం డియల్‌పి ఓ ఆదేశాల మేరకు విధుల నుండి వాలంటీర్ను తొలగించారు.

శేషుబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు జన్మదిన వేడుకలు అవనిగడ్డలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుడివాక రామాంజనేయులు, తుంగల నరేష్, కోసూరి అవినాష్ తదితరులు పాల్గొన్నార.ు అదేవిధంగా పంచా యతీ పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను ఆధ్వర్యంలో శేషుబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు

సిమెంట్ రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం పంచాయతీలో గల అన్నవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. గ్రామంలోని రెండు సిమెంటు రోడ్లకు పంచాయతీ సర్పంచ్ తుమ్మా సోము లమ్మ సోమవారం ఉదయం పనులను ప్రారంభించారు. గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది తీసుకువచ్చిన భూహక్కు చట్టం27/23 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అవనిగడ్డ బారోసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనక రఘురాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ చట్టం ద్వారా రైతులకు ప్రజలకు ఎంతో నష్టదాయకమని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తక్షణమే ఈ చట్టాన్ని రద్దుచేసి రైతులకు ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మత్తి వెంకటేశ్వరరావు, అందే శ్రీరామకష్ణమూర్తి, రామిశెట్టి వేణుగోపాలరావు, అసోసియేషన్ కార్యదర్శి తిమ్మన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

రంగబాబుకు యార్లగడ్డ పరామర్శ

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరంలో టిడిపి నాయకులు రంగబాబు పై వైసీపీ నాయకుల దాడిని గన్నవరం టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు తీవ్రంగా ఖండించారు. గన్నవరం మండలం చినావుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రంగబాబును ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగబాబుకి పూర్తి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. మీడియాలో సంఘటనకు సంబంధించిన వివరాలు వచ్చిన గన్నవరం పోలీస్ అధికారులు స్పందించకపోవడాన్ని తప్పు పట్టారు. పూర్తి ఆధారాలు ఉన్నా కూడా ఇంత వరకు నిందుతులను ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గూడపాటి తులసి మోహన్, జాస్తి వెంకటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శివారు గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీరు : ఉప్పాలరాము

ప్రజాశక్తి పెడన : నియోజవర్గం శివారు ప్రాంతాల వరకు తాగునీరు పూర్తయిలు అందించాలని పెడన నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని బంటుమిల్లి, కత్తివెన్ను మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ తీరప్రాంతాలైన ప్రతి గ్రామంలోనూ పూర్తిస్థాయి తాగునీరు అందిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను నిమిత్తం మంచినీటి చెరువులను తవ్వించి పైపులను ద్వారా ఈ నీటిని సరఫరా చేసిందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, మంచినీటి, డ్రైనేజీలపై వంతెనలు నిర్మించడానికి జిల్లా పరిషత్ నుంచి నిధులు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లోని సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తననే కలిసి కలిస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు టిడిపి. జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, గాడిపర్తి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. గత పద రోజులుగా నందిగామ మండలం గొల్లమూడి గ్రామంలో టిడిపి అధ్యక్షుడు గాడిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్, సిబిఎన్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకుంది. క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , నందిగామ టిడిపి నేతలతో కలిసి పాల్గొని బహుమతులు పంపిణీ చేశారు. తొలుత నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు మొదటి బహుమతి ఎన్సిసి నందిగామ, రెండవ బహుమతి బ్లాక్ స్క్వాడ్, మూడవ బహుమతి టీం గోళ్లమూడి, నాలుగవ బహుమతి టీం చంటి గోళ్లముడిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు బత్తిన రవి, సీనియర్ టిడిపి నాయకులు మరియు టోర్నమెంట్ నిర్వాహకులు గాడిపర్తి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి కటారపు నాగేశ్వరరావు మరియు గ్రామ టిడిపి నాయకులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

64వ డివిజన్లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు సోమవారం 64వ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ నియోజవర్గంలో కార్పొరేటర్లు అందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రజల వద్దకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రూహులా, డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి, కార్పొరేటర్ ఎర్రగొర్ల తిరుపతమ్మ, శ్రీరాములు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : కృష్ణాజిల్లా పశుగ్రానాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను సంబంధిత రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగ్రాణాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, సర్పంచ్ నాగేంద్రమ్మ, పాలంకి రమణరెడ్డి, సహాయ సంచాలకులు డాక్టర్ రామారావు, పశువైద్యాధికారి తులసి పాల్గొన్నారు.

కేశినేని నాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-తిరువూరు: విజయవాడ ఎంపి కేశినేని నాని పుట్టినరోజు వేడుకులను తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయ్ వైస్ చైర్ పర్సన్స్ వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ వెంకటేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, మూడు దుర్గారావు, వైసిపి పట్టణ అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, ఎఎంసి డైరెక్టర్ గత్తం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ యానాల గోపిచంద్ సారధ్యంలో వైసిపి మాజీ అధ్యక్షులు పోలినేడి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో 150 మంది టిడిపిలో చేరారు. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, బాడిశ మురళీకృష్ణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 26వ తేదిన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రస్థాయి 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురామ్, వివిధ శాఖల అధికారులతో కలిసి జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత ఉట్టిపడే విధంగా పండుగా వాతావరణంలో గణతంత్ర దినోత్సవం వేడకలను నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారని, సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ సలహాదారులు పాల్గొనే గణతంత్ర వేడుకలకు తగిన విధంగా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. వివిఐపి, విఐపి గ్యాలరీలలో ప్రోటోకాల్ మేరకు సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడకలను వీక్షించేందుకు విచ్చేసే వారికి ఎటువంటి ఇబ్బందులు

లేకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, సబ్ కలెక్టర్ అతిధి సింగ్, డిఆర్‌వో ఎస్ వి నాగేశ్వరరావు, డియంహెచ్‌వో డా. యం.సుహాసిని, పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు, డిప్యూటి డిఇవో కె.వి.ఎన్.కుమార్ పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో నరెడ్కో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) 16వ జాతీయ సదస్సు ఫిబ్రవరి 2, 3 తేదీలలో జరుగుతుందని నరెడ్కో సెంట్రల్ జోన్ ప్రెసిడెంట్ ముక్తేశ్వరరావు, నరెడ్కో అధ్యక్షులు జి.చక్రధర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని శేషసాయి హెూటల్ నందు సోమవారం సాయంత్రం నరెడ్కో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యూడిల్లీలో జరిగే సదస్సులో దేశంలో రియల్ ఎస్టేట్ ఎదుగుదలతో పాటు పరిణితి చెందేందుకు అవసరమైన చర్యల విషయాలను చర్చించేందుకు ఈసదస్సు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇందులో రియల్ ఎస్టేట్ రంగంతో సంబంధం ఉన్నవారందరూ, ప్రభుత్వాదికారులతో సహ పరిశ్రమలోని దిగ్గజాలు,ంపెట్టుబడులు పెట్టేవారు అందరూ పాల్గొని తమ సలహాలను ,సూచనలనరాౖఅందిస్తారన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ ఆర్థికాభివృద్ధికి, ఉపాధికల్పనను పెంచడానికి రియల్ ఎస్టేట్ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. మన దేశ ఆర్థికాభివృద్ధికి కొన్ని చిన్న చిన్న

సమస్యలను పరిష్కారాన్ని రియల్ ఎస్టేట్ ఎలా కలుగచేస్తుందో ఈసదస్సులో చర్చించేందుకు మంచి వేదిక అవుతుందన్నారు. కేవలం భవన నిర్మాణాలను చేపట్టడం మాత్రమే కాదని, ఈపరిశ్రమ నివాసయోగ్యమైన వాతావరణాన్ని కలుగచేయడంతో పాటు, నిరుద్యోగ సమస్యకు సమాధానం, అనుబంధ సంస్థలకు అవకాశం కలిగిస్తుందన్నారు. ఇటువంటి విషయాలను సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు బిల్డర్లు పాల్గొన్నారు.

24, 25 తేదీల్లో 'ఉమ్మిడి' ఆభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 24, 25 తేదీల్లో విజయవాడలోని ఉమ్మిడి జ్యూయలర్స్ ఆధ్వర్యంలో జ్యూయలరీ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మిడి జ్యూయలర్స్ మేనేజింగ్ పార్టనర్ అమరేంద్రన్ తెలిపారు.నగరంలోని హెూటల్ నందు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. వారసత్వ జ్యూయలరీ బ్రాండ్‌లో అగ్రగామిగా ఉన్న ఉమ్మిడి జ్యూయలర్స్ నగరంలో ప్రదర్శన ఏర్పాటు చేస్తుందని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, అందరిని ఆకట్టుకునే ట్రెండీ జ్యూయలరీ ఐటెమ్స్ ఉంటాయని తెలిపారు. ప్రదర్శనతో పాటు అమ్మకం కూడా ఉంటుందని తెలిపారు.

ఆఫర్లు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ట్రెండ్‌కు అనుగుణంగా ఎప్పటికపుడు నూతన ఫ్యాషన్ బ్రాండ్లను అందిస్తున్న అమెజాన్ సరికొత్తగా హర్ పల్ ఫ్యాషనబుల్ పేరుతో ప్రత్యేక ఆఫర్లను అమెజాన్ స్టోర్ల నందు ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ హెడ్ కె.ఎస్.దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 1200పైగా బ్రాండెడ్ ఐటెమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఫ్యాషన్ వస్తువులను కావాలనుకునేవారు వారికి కావాల్సిన బ్రాండ్‌ను ఎంచుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక ఆఫర్లు కూడా అందిస్తున్నామని తెలిపారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురంలో గల దళవాయి సుబ్బరామయ్య (డిఎస్ఎంసి) నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ట్యాబ్‌లను స్థానిక కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు హారిక, ఉపాధ్యాయులు సిహెచ్‌విఎస్‌వి ప్రసాద్, డి.వి. మురళి ప్రసాద్, వి. రాజ్యలక్ష్మి, ఆర్.బి ఉదయ్ కిరణ్, ఏలూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బిసిల సంక్షేమానికి పెద్దపీట : ఉమా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ బీసీలకు పెద్దపీట వేసి వారి సంక్షేమానికి, అభివృద్ధికి చేయూతనందించారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అంతకు ముందు జ్యోతిబాపూలే, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ బీసీలకు జగన్‌మోహన్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారన్నారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట గురుమూర్తి, ప్రేరేపి ఈశ్వర్, చెన్నుబోయిన చిట్టిబాబు, చుట్టుకుదురు వాసు, ధరణికోట విజయలక్ష్మి, కరిమికొండ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిమ్రాలో ప్రోస్థోడాంటిస్ట్ డే

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: స్థానిక నిమ్రా దంత వైద్య కళాశాలలో సోమవారం అంతర్జాతీయ ప్రోస్థోడాంటిస్ట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహిస్తూ అనేక పోటీలు నిర్వహించారు. డాక్టర్ అమీన్, డాక్టర్ రమ్య పాల్గొని బహుమతులు అందజేశారు. అంతర్జాతీయ ప్రోస్థోడాంటిస్ట్ డే సందర్భంగా కృత్రిమ పళ్ల సెట్టుపై 50 శాతం రాయితీ అందజేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీ వరకు రిజిష్టర్ చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ పద్మిని, డాక్టర్ రోమానంద్, డాక్టర్ ఆయేషా పాల్గొన్నారు.

ఇంధన సమృద్ధికి కోల్ ఇండియా సన్నద్ధం

చైర్మన్ పి.ఎం.ప్రసాద్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి ద్వారా పోటీ ప్రపంచంలో ముందంజ వేస్తూ అనుకున్న లక్ష్యాలను సాగిస్తున్న సంస్థ కోల్ ఇండియా అని కోల్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పోలవరపు మల్లిఖార్జున ప్రసాద్ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల వెబినార్ హాల్‌లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో బొగ్గు గనుల నిర్వహణ, ఉత్పాదన శక్తి అనే అంశంపై

సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాలాతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎం.ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల్లో ఇండియన్ రైల్వే సంస్థ తరువాత రెండో అతిపెద్ద ఉద్యోగులు కోల్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి 780 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుని అది సాధించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యత పాటిస్తూ ఉద్యోగుల భద్రత మరియు సంక్షేమ కార్యక్రమాలకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్.సాంబిరెడ్డి పాల్గొని పి.ఎం.ప్రసాద్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి.జయప్రకాష్, డాక్టర్ ఎస్.బి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, డాక్టర్ ఎండీఎస్ రెహమాన్, డాక్టర్ జె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
23 జనవరి 2024

విజయవాడలో..

అవనిగడ్డలో..

బంటుమిల్లిలో...

చల్లపల్లిలో...


గుడివాడలో...

అంగన్వాడీలపై కర్కశత్వం

అంగన్‌వాడీలపై ప్రభుత్వం కర్కశత్వం ప్రదర్శించింది. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు గత 42 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కోటి సంతకాలు సేకరించి ముఖ్య మంత్రికి అందించేందుకు చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అంగన్‌వాడీలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విజయవాడ వస్తున్న అంగన్‌వాడీలను పోలీస్‌స్టేషన్లకు తరలించి నిర్బంధించారు. నిర్బంధాలు కొనసాగిన కూడా అంగన్‌వాడీలు పోలీస స్టేషన్లలో కూడా ధర్నాలు కొనసాగించారు. అంగన్‌వాడీలకు సిపిఎం, ప్రజాసంఘాల నాయ కులు, టిడిపి, జనసేన పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. అరెస్టు చేసిన అంగన్‌వాడీలను సాయంత్రం విడుదల చేశారు. ఇక విజయవాడలో ధర్నాచౌక్‌లో ఆదివారం రాత్రి సమ్మెలో పాల్గొన్న అంగన్ వాడీలపై పోలీసులు మూకుమ్మడిగా విరుచుకుపడి అరెస్ట్‌ల పర్వం సాగించారు. భీభత్సకాండ సృష్టించారు. ధర్నా చౌక్‌లోని దీక్షా శిభిరానికున్న విద్యుత్‌ను తీసేసిన పోలీసులు చీకటిలోనే దొరికిన వారిని దొరికినట్లు ఈడ్చిపడేశారు.

కంకిపాడులో...

పమిడిముక్కలలో..


తోట్లవల్లూరులో...


ఉంగుటూరులో...


మోపిదేవిలో...

మచిలీపట్నంలో...

పామర్రులో...

విజయవాడలోని బిఆర్‌టిఎస్ రోడ్డులో అంగన్‌వాడీలు, నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

పెనుగంచిప్రోలులో..

విస్సన్నపేటలో...

తిరువూరులో...

మైలవరంలో...

గన్నవరంలో...

భవానీపురంలో...

గంపలగూడెంలో..


జి.కొండూరులో..

ఘంటసాలలో...

మైలవరంలో...

మైలవరం పోలీస్‌స్టేషన్‌లో సిహెచ్ బాబురావు, రమాదేవి